క్లుప్తంగా...

ఘనాపూర్‌లో ఉచిత వైద్యశిబిరం



ఘట్‌కేసర్: ఘనాపూర్ గ్రామంలో వెంకటాపూర్ నీలిమా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 627 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నీలిమా పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



కీసర: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున వివిధ గ్రామాలకు చెందిన యువత బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం కీసర, భోగారం, రాంపల్లిదాయర, అంకిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 50 మంది మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు బెలిదేరమేష్‌గుప్తా , సింగారం నారాయణ పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్ ప్రారంభం



కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 15 వవార్డులో సాయిమహిమ కాలనీలో దాతల సహకారంతో సుమారు నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ఆదివారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్‌చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కోఆప్షన్‌సభ్యుడు షఫీ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై కృషి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఎంజేఎఫ్ మేడ్చల్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్‌కు చెందిన జర్నలిస్ట్ శ్రీనివాస్ ఎంజేఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలపై కృషి చేస్తానన్నారు.

రెడ్డి సంక్షే సంఘం మున్సిపల్ అధ్యక్షుడిగా జనార్ధన్‌రెడ్డి



ఘట్‌కేసర్: రెడ్డి సంక్షే సంఘం మున్సిపాలిటీ అధ్యక్షుడిగా కట్ట జనార్ధన్‌రెడ్డి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం కార్యలయంలో జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షుడిగా సంజీవరెడ్డి, విక్రాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శివప్రదీప్‌రెడ్డి, కోశాధికారిగా జైపాల్‌రెడ్డి, సభ్యులుగా రాంచంద్రారెడ్డి, పురుషోత్తంరెడ్డి, బొక్క సంజీవరెడ్డి, మైపాల్ రెడ్డి, హరినాథ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

అంగన్‌వాడీల సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఘట్‌కేసర్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సెప్టెంబర్ 11 నుండి అంగన్‌వాడీలు నిర్వహించతలపెట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె వాల్‌పోస్టర్‌ను తెలంగాణ అంగన్‌వాడీ, సిబ్బంది జిల్లా అధ్యక్షురాలు సుచిత్ర, జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయచంద్ర, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యాదయ్య పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ మరణం తీరనిలోటు

అల్వాల్: ప్రజా గాయకుడు గద్దర్ మరణం తీరనిలోటు అని ప్రొఫెసర్ కాశీం అన్నారు. ఆదివారం సుభాష్‌నగర్‌లో ఎర్రజెండా బస్తీ వాసులు ప్రజాకవి గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రొ. కాశీం, గద్దర్ కూతురు వెన్నెల హాజరై మాట్లాడుతూ ఎక్కడైతే అణచివేతకు గురి అవుతున్నప్పుడు అక్కడనే గద్దర్ ఉంటారన్నారు.





ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

ఘట్‌కేసర్: పట్టణంలోని రజకుల కార్యలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, నారాయణ, ఆంజనేయులు, నాగరాజు, రాజు, పాండు, బాబు, శరత్, శ్రీకాంత్, బాబు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

కీసర: తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలతోపాటు, మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నాగారం మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్మెన్ కౌకుట్లచంద్రారెడ్డి నివాళులర్పించారు.

ఐలమ్మకు నివాళులు అర్పించిన నేతలు

మేడ్చల్: తొలి దశ తెలంగాణ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని నేతలు నిర్వహించారు. మేడ్చల్‌లో , గౌడవెళ్ళిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి



తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

శామీర్‌పేట్: క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, పథకాలను సాధించాలని అథ్లెటిక్స్ జిల్లా ప్రెసిడెంట్ ప్రభుకుమార్ సూచించారు. ఆదివారం హకీంపేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడలు అట్టహాసంగా జరిగాయి. ఈ క్రీడా పోటీల్లో మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 30 మంది క్రీడాకారులను రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేయనున్నామని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.

మట్టి, బియ్యం సేకరించిన బీజేపీ నాయకులు



మేడ్చల్ రూరల్: ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా గుండ్లపోచంపల్లిలో ఆదివారం మేరా మాటీ– మేరా దేశ్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రంరెడ్డి స్థానిక హనుమాన్ ఆలయంలో కలశ పూజ చేయగా అనంతరం నాయకులు ర్యాలీగా తిరుగుతూ ఇంటింటి నుండి మట్టి, బియ్యాన్ని సేకరించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ సరస్వతి పాల్గొన్నారు.

30 ఏళ్ల కల సాకారమైంది : బీఎల్ఆర్



న్యూనర్సింహ్మనగర్ కాలనీలో సంబరాల్లో పాల్గొని మాట్లాడుతున్న ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉప్పల్ నియోజకవర్గ ప్రజల సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, చర్లపల్లి, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, రామంతాపూర్ డివిజన్‌లలోని పలు కాలనీలు ఇండస్ట్రీయల్ జోన్‌లో ఉండటంతో అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను పలుమార్లు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో మొదటగా కొన్ని కాలనీలను రెసిడెన్షియల్ జోన్‌లోకి మారుస్తు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ప్రకటించిన జాబితాలో మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్స్‌హిల్స్ కాలనీ, న్యూనర్సింహ్మనగర్, తిరుమలనగర్ ఎక్స్‌టెన్షన్ కాలనీలు ఉండటంతో స్థానికంగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తు ఆదివారం న్యూ నర్సింహ్మనగర్ కాలనీలో సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి బీఎల్ఆర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, గుమ్మడి జంపాల్‌రెడ్డి, శివ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలను మరింత విస్తృతం చేయాలి



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న లయన్స్‌క్లబ్ 320సి డిస్ట్రిక్ గవర్నర్ హరీష్‌రెడ్డి

కుషాయిగూడ: సేవాభావంతో ఏర్పడ్డ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయాలని లయన్స్ క్లబ్ 320సి డిస్ట్రిక్ గవర్నర్ కట్టంగూర్ హరీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్‌రావునగర్, స్నేహపురి ఆధ్వర్యంలో సాయిరాంనగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో లయన్స్ క్లబ్ వేదికగా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పోగ్రాం కోఆర్డినేటర్ మాకవరం శ్రీదేవి, లయన్స్ ప్రతనిధులు విజయ్‌కుమార్, వరప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణులు సంఘటితం కావాలి

ఉప్పల్ : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో చిలుకానగర్ డివిజన్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్రను నిర్వహించారు. శ్రీనివాస బేకరి, ప్రశాంత్‌నగర్, ఎస్‌బి కాలని, అన్నపూర్ణ కాలని, శ్రీనివాస హైట్స్ వరకు సాగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి హాజరై కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. రామంతాపూర్, చిలుకానగర్ హబ్సిగూడ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతాం



తాగునీటి పైపులైన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్

బోడుప్పల్: డివిజన్ పరిధిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్ అన్నారు. 4వ డివిజన్ న్యూ భవానినగర్ కాలనీలో మంచినీటి పైపులైన్ ప్రారంభోత్సవంలో ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో తాగునీరు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, విద్యుత్, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజకవర్గ బీబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ఆర్థికసాయం

ఉప్పల్: హోంగార్డు రాము బ్రెయిన్ స్ట్రోక్‌తో జూలై 12న మృతి చెందాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారి కుటుంబాని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో మల్కాజ్‌గిరి డివిజన్‌లోని ఏసీపీ,ఇన్‌స్పెక్టర్‌ల చొరవతో అందరూ కలిసి రూ.10 లక్షలను చెక్కు రూపంలో ఆదివారం వారి కుటుంబ సభ్యులకు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ చేతుల మీదుగా అందజేశారు.

ఘనంగా శ్రీవారి కల్యాణం

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో శ్రీవారి కళ్యాణం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు కళ్యాణమహోత్సవాన్ని నిర్వహించారు.ఆలయ ఈవో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ప్రతి నెలా రెండవ ఆదివారం స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు.

ఎంఆర్‌పీఎస్ నిరాహార దీక్షలు

ఉప్పల్: ఎస్సీవర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిరసన నిరాహార దీక్షలు ఆదివారం రెండవ రోజుకు చేరుకుంది. ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిరహారదీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. పంగ ప్రణయ్ కుమార్, బేరిపాక సిద్దులు, త్రినేత్ర, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంద సంజీవ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈవేడుకలకు మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్లు సామల బుచ్చిరెడ్డి, జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కళ్ల అద్దాల పంపిణీ

మల్లాపూర్: మధుర చారిటబుల్ ట్రస్ట్ సేవలను గత 20 ఏళ్లుగా ఉప్పల్ నియోజకవర్గంలో పేద ప్రజల కోసం విస్తృతంగా చేపడుతున్నామని ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ అశోక్‌నగర్‌లో కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారందరికి అద్దాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు పి.నర్సింహారెడ్డి, స్టార్‌రెడ్డి, రాజేష్, జమీలా భేగం, భానుగౌడ్,మల్లేష్ యాదవ్,రాఘవ, జహీరుద్దీన్, జితేందర్‌రెడ్డి, అమీర్, పవన్, రాజ్‌గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా బీఎల్ఆర్ ట్రస్టు

కుషాయిగూడ: ఆపదలో ఉన్నవారికి బీఎల్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందని ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన అయిలవేని రాములు కుటుంబానికి 10 వేల ఆర్థికసాయం అందజేశారు. ట్రస్టు చైర్మన్, ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆర్థికసాయం అందజేసినట్లు జంపాల్ పేర్కొన్నారు.

అమ్మవారికి లక్ష గాజులతో అలంకరణ

బోడుప్పల్: పెంటారెడ్డి కాలనీలోని శ్రీమాతా నిమిషాంబికా దేవి అమ్మవారిని ఆదివారం లక్షగాజులతో అలంకరించారు. అమ్మవారిని సౌభాగ్యలక్ష్మి, సుమంగళిలక్ష్మి, లక్ష నామాలతో కుంకమార్చన కార్యక్రమాలు నిర్వహించగా ఈకార్యక్రమానికి బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చీరాల నర్సింహ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్ , ఆలయ ప్రధాన అర్చకులు చంద్ర శేఖర్ శర్మ పాల్గొన్నారు.

నేతాజీనగర్ అధ్యక్షుడిగా లింగం యాదవ్

రామంతాపూర్ : డివిజన్ పరిధిలోని నేతాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జి.లింగం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సీఎం మల్లేష్, కోశాధికారులుగా ఎం.శ్రీశైలం, చింటులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారులు చాంద్‌పాషా, సిద్ది లింగం, యాదగిరి, పవన్, ఉపేందర్, వెంకటేష్‌చారి, రమేష్, సాయిబాబాలు పాల్గొన్నారు.

బహుజనులు ఏకమైతే రాజ్యాధికారం సాధ్యం



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కరుణాకర్

ఘట్‌కేసర్: బహుజనులు ఏకమైతే రాజ్యాధికారం సాధ్యమని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కప్పరగల్ల కరుణాకర్ అన్నారు. అంబేడ్కర్ ఆలోచన విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆదివారం నిర్వహించిన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరుణాకర్ వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ప్రసాదించిన రాజ్యాంగంతో బడుగులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి ఆ దిశగా అడుగులు ముందుకు వేయాలన్నారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, దాసు పాల్గొన్నారు.

అన్నోజిగూడలో మేరీ మాటీ.. మేరా దేశ్



పోచారం: అన్నోజిగూడలోని అయ్యప్ప గుడి వద్ద బీజేపీ పోచారం మున్సిపల్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ×మేరీ మాటీ.. మేరీ దేశ్ౕ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి బూత్ నుండి మట్టి సేకరణకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో బీజేపీ మధ్యప్రదేశ్ ఇంచార్జి మురళీధరరావు, జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్

ఒకరికి గాయాలు



కేశవ (ఫైల్)

కీసర: నిబంధనలకు విరుద్ధంగా జరిపిన బ్లాస్టింగ్ వల్ల ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన ఆదివారం కీసరగుట్టచౌరస్తాసమీపంలో చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లాకు చెందిన కేశవ(36) కీసరగుట్ట చౌరస్తాలోని సిమెంట్ ఇటుకలు తయ్యారు చేసే కంపెనీలో కూలీగా పనిచేస్తున్నాడు. కీసరగుట్టచౌరస్తాలో అటవీ భూమిని ఆనుకొని గత కొన్ని రోజులుగా కొందరు గుట్టను తవ్వి బండరాళ్లు పగలగొట్టే పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఒక బండరాయి ఎగిరి వచ్చి కూలీలు నివసించే ఇంటిముందు కూర్చున్న కేశవ తలపైన పడింది. తలలో బండరాయి ముక్క ఇరుక్కుపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన వ్యక్తికి చికిత్సనిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నిబంధనలు పాటించకుండా బ్లాస్టింగ్ చేసిన వ్యక్తితోపాటు, భూ యజమానిపై కేసు నమోదు చేశామన్నారు.

మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ అదృశ్యం



హేమంత్‌కుమార్ (ఫైల్)

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై శేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కంపల్లి హేమంత్‌కుమార్ (45) జీఏన్నార్ యాదాద్రి రెసిడెన్సీలో నివాసముంటున్నాడు. ఈ నెల 7న ఉదయం విధుల్లోకి వెళ్లి తిరిగి ఇంటికి 10 గంటలకు తిరిగొచ్చి కుమారుడికి బైక్ తాళం ఇచ్చి కుటుంబ సభ్యులకు ఇతర సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకి లభించలేదు. దీంతో అతడి భార్య మాధవి 8న పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కిష్టయ్యముదిరాజ్



ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడు కిష్టయ్యతో మాజీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బర్ల కిష్టయ్యముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాలాజీనగర్‌లోని ముదిరాజ్ సంఘం ఆవరణలో ఆదివారం ఎన్నికల సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా రెడ్డబోయిన శ్రీశైలంముదిరాజ్, కోశాధికారిగా బర్ల ఆంజనేయులుముదిరాజ్ ఎన్నికయ్యారు.

బీజేపీ టికెట్ కోసం సంతోష్ దరఖాస్తు



మేడ్చల్: మేడ్చల్ బీజేపీ టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ మేడ్చల్ కు చెందిన బీజేపీ నాయకుడు సంతోష్ వేలూరి ధరఖాస్తు చేసుకున్నారు. ఆయన నగరంలోని బీజేపీ కార్యాలయానికి వెళ్ళి తన బయోడేటాను జతపరిచి మేడ్చల్ బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండల పరిషత్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యలయంలో ఆదివారం దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద రెత్తున ర్యాలీ నిర్వహించారు.



ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి



పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న కరుణకుమారి

బోడుప్పల్: అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి అన్నారు. బోడుప్పల్ ఇందిరానగర్ కాలనీలో అల్వాల్ ప్రాజెక్ట్‌లో అంగన్‌వాడి ఉద్యోగాల నిరవధిక సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్, ఏఐటియుసీ కో స్టేట్ కోశాధికారి ప్యారిజాన్, మండల ప్రధాన కార్యదర్శి దండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.